ప్రజాశక్తి
శుక్రవారం 16 ఆగస్టు 2024
5
పార్వతీపురం మన్యం

వీరఘట్టం కెజిబివికి ఉత్తమ అవార్డు

సిఎం చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న ఎస్ఒ ప్రమీల

ప్రజాశక్తి -వీరఘట్టం

మండలంలోని రేగులపాడులో గల కెజిబివి పాఠశాలకు గురు వారం మంగళగిరి లో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఎస్ఒ ఐ.ప్రమీలకు అవార్డు ప్రదానం చేశారు. ఈ ఏడాది పదో తరగతి ఉత్తమ ఫలితాలతో పాటు, పాఠశాలల నిర్వహణ, మొక్కలు నాటడం, తదితర అంశాలపై ఉత్తమ పాఠశాలగా గుర్తించినట్లు ఆమె తెలిపారు.

జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి కృషి

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో మంత్రి సంధ్యారాణి
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- శకటాల ద్వారా ప్రభుత్వ ప్రగతి ప్రదర్శన
- ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న స్త్రీశిశు సంక్షేమశాఖా మంత్రి సంధ్యారాణి

జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ రంగాలను రెండు కళ్లుగా భావిస్తూ ముఖ్యంగా పేదరిక నిర్మూలన దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే దిశగా తమ ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుందని రాష్ట్ర మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె తొలుత జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ శోభిక మంత్రిని సాధారంగా ఆహ్వానించి, వేదిక మీదకు తీసుకువచ్చారు. అనంతరం పోలీసు విభాగానికి చెందిన వివిధ దళాల భద్రతా విభాగాల కవాతుల మధ్య గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈరోజు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు పొందిన శుభ దినం. జాతిపిత మహాత్మా గాంధీ వంటి ఎంతో మంది మహానుభావుల త్యాగఫలం ఈ స్వాతంత్ర్య దినోత్సవం. స్వాతంత్ర్య సాధనలో అనేక మంది జాతీయ నాయకులు అమరులయ్యారు. అమరులైన మహానుభావులు అందరికి నా హృదయపూర్వక నివాళ్లు. మహానుభావుల త్యాగాలు, వారి ఆశయాలు వృథా కాకూడదు. జాతి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసి సమున్నత దేశాన్ని ఆవిష్కరించాలి. రాష్ట్ర ప్రభుత్వం అభివద్ధి, సంక్షేమ రంగాలను రెండు కళ్ళుగా భావిస్తూ ముఖ్యంగా పేదరిక నిర్మూలన దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుంది. స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు దేశ అభివృద్ధికి ఎంతో కషి చేస్తున్న సంగతి విదితమే. దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడం, అందులో భాగంగా రాష్ట్రంలోను, జిల్లాలోను విజయవంతంగా పూర్తి కావడం జరిగింది. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పడింది. "విజన్ ఆంధ్రా 2047" డాక్యుమెంటును తయారు చేసి రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టుటకు సమగ్రమైన కార్యాచరణను అమలు చేయడం జరుగుతుంది. జిల్లాలో రానున్న వంద రోజులకు, అదేవిధంగా రానున్న ఏడాదికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాం.

ఇందులో భాగంగా ప్రజల సమస్యలు పరిష్కారం ప్రాధాన్యతను ఇస్తూ "ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతి సోమవారం నిర్వహిస్తున్నాం. "పేదల సేవలో" అనే కార్యక్రమాన్ని ప్రతి నెలా 1న నిర్వహించి పేదలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం త్వరలో ప్రారంభిస్తున్నది. అన్న క్యాంటీన్ల ఈ రోజు నుండి ప్రారంభించి పేదల ఆకలిని తీర్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లవారుతుండగానే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో ఇంటి వద్దనే అందిస్తున్నాం. జిల్లాలో ఈనెల 1న 1.43 లక్షల మందికి రూ.59.58 కోట్లు రూపాయలను పింఛన్లుగా పంపిణీ చేశాం. రాష్ట్రంలో "ఉచిత ఇసుక" విధానాన్ని తీసుకువచ్చాం. ఇసుక అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ ఉచితంగా ఇసుకను పొందవచ్చు. అయితే ఇసుక తవ్వేందుకు, రవాణా, నిర్వహణ ఖర్చులు మాత్రమే చెల్లించాలి. జిల్లాలో ఇసుక రీచ్‌లు లేనందున ఇతర జిల్లాల రీచ్‌లను వినియోగించుకోవడం జరుగుతోంది. ఇందుకు జిల్లాలో రీచ్‌లను గుర్తించి అనుమతులకు ప్రతిపాదనలు అందజేశాం.

వ్యవసాయ పరంగా ఉన్న అన్ని వనరులను వినియోగించుకుని ఆర్థిక అభ్యున్నతికి అడుగులు వేయాలి. రైతులు లాభదాయక పంటల దిశగా ఆలోచించాలి. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సీతంపేటలో రూ.7 కోట్లతో పసుపు ఉత్పాదక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం ఆనందదాయకం. అలాగే జిల్లాలో ఆయిల్ పామ్ పంటకు ఎక్కువ అవకాశాలు ఉన్నందు ఉపాధి హామీ అనుసంధానంతో రైతులకు ముఖ్యంగా గిరిజన రైతులను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. జిల్లాలో ప్రతి ఎకరాకు సాగు నీరివ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. ఈ ఏడాది తోటపల్లి, వెంగళరాయ సాగర్, పెద్దగడ్డ జలాశయాల నుంచి ఖరీఫ్ పంటకు సాగు నీటిని గత నెల విడుదల చేసిన సంగతి విదితమే. రానున్న కొద్ది కాలంలో మంజూరైన పనులను పూర్తి చేసి 84 వేల 167 ఎకరాల స్థిరీకరణతో పాటు 12 వేల 309 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీటిని సరఫరా చేయడం, కొత్త ప్రతిపాదనల కింద 52 వేల 480 ఎకరాల స్థిరీకరణకు, 5వేల 557 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

గత రెండేళ్లుగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినందుకు సంతోషంగా ఉంది. ఇంటర్‌లోనూ మంచి ఫలితాలు సాధించగలిగాం. ఇదే స్ఫూర్తి కొనసాగాలని, రాష్ట్రంలో ర్యాంకు నిలబెట్టాలని ఆకాంక్షిస్తున్నాను. జిల్లాలో ప్రతి పాఠశాలలో పౌష్టికాహారం విలువను తెలియసేందుకు "మన బడి - మన తోట" కార్యక్రమాన్ని చేపడుతున్నాం. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించుటకు, వారిలోని ఆలోచనాత్మక శక్తిని వెలికితీయుటకు తరచూ "సైన్సు ఫెయిర్లు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నాం. విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి కల్పించడం, వారిలో ప్రతిభను గుర్తించడం అందులో ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు తగిన తర్ఫీదు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి.

జిల్లాలో రక్త కొరత నివారణకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టడం ముదావాహం. "మేము సైతం" నినాదంతో రక్తదానాన్ని ప్రోత్సహించడం శుభపరిణామం. జిల్లాలో సాలూరు, పాలకొండలలో కొత్తగా రక్తనిధి కేంద్రాలు ఏర్పాటుకు, బ్లడ్ కాంపోనెంట్ సెపరేషన్ యూనిట్లను పార్వతీపురంలో ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం. సాలూరులో న్యూట్రిషన్ రేహబిలిటేషన్ సెంటర్ ఏర్పాటుకు, సీతంపేట, పార్వతీపురం ఐటిడిఏల్లో గర్భిణీ వసతి గృహాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. సాలూరు ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చేందుకు అడుగులు వేస్తున్నాం. రహదారి లేని మారుమూల గ్రామాలకు సైతం కనీసం ఫీడర్ అంబులెన్సులు వెళ్లేలా చర్యలు చేపడుతున్నాం.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్ర స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్థానిక ఠాగూర్ మున్సిపల్ ప్రభుత్వ బాలిక పాఠశాల విద్యార్థులు స్వాగత నృత్యం, వందే భారతం ప్రదర్శించారు. కొమరాడ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు పాడుదామా స్వేచ్ఛాగీతం, భామిని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు ధింసా నృత్యం, పార్వతీపురంలోని డాక్టర్ డివిఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు మన్యం డాన్స్ పెర్ఫార్మన్స్, గరుగుబిల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు పిరిమిడ్ దిల్ సే ఇండియా డాన్స్, సీతానగరం మండలం జోగింపేట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు సంఘటనం ఒక యజ్ఞం నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన ఠాగూర్ పాఠశాల, కొమరాడ, గరుగుబిల్లి కెజిబివి పాఠశాల విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

ఎక్కడా డోలీమోతలు లేకుండా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన గిరిజన సంక్షేమ సమావేశంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతిని గుర్తు చేస్తున్నాను. గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుంది. జిల్లాలో 62 వేల 692 మందికి అంగన్వాడీల ద్వారా పౌష్టకాహారం అందుతుందని తెలియజేస్తున్నాను. మారుమూల ప్రాంతాల్లో ఉన్న గిరిజన మహిళలు ప్రసవం తేదీకి ముందుగానే వైద్య సేవలు లభిస్తున్న గర్భిణీ వసతి గృహాలకు రావాలి. జిల్లాలో మాతృశిశు మరణాలు గణనీయంగా నివారణకు కావాల్సిన ఆవశ్యకత ఉంది.

జిల్లాలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగు నీరందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం. సాలూరు నియోజకవర్గంలో 31 గ్రామాలకు తాగు నీటి సదుపాయం కల్పించేందుకు పనులు మంజూరు చేశాం. మరో 70 గ్రామాలకు త్వరలో పనులు మంజూరు కానున్నాయి. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని ఆర్ఒ ప్లాంట్లు అన్నీ పనిచేసి సురక్షిత తాగు నీరందించేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రతి పేదవానికి గృహ భాగ్యం కలగాలని ప్రభుత్వ ధ్యేయంగా ఉంది. పిఎం జన్ మాన్ కింద 2,375 గృహాలను గిరిజనులకు మంజూరు చేశాం.

జిల్లాలో పరిశ్రమల స్థాపన ఆవశ్యకత ఉంది. వలసల నివారణకు, ఆర్థిక అభివృద్ధికి పరిశ్రమలు దోహదం చేస్తాయి. జిల్లాలో స్వయం సహాయక బృందాలను మరింత బలోపేతం చేసి కనీసం మినీ పరిశ్రమల స్థాయిలో ఉండాలని వాంఛిస్తున్నాం. జిల్లాలో 19,803 స్వయం సహాయక బృందాలు ఉండగా, వీరిలో 2,29,315 మంది సభ్యులు ఉన్నారు. ఇంత మంది సభ్యులు తలంచుకుంటే జిల్లా రూపురేఖలు సమూలంగా మార్చగలరు. అనేక వనరులు ఉన్నాయి, వాటిని ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో రూ.585 కోట్లు బ్యాంకు లింకేజీగా సమకూర్చేందుకు చర్యలు చేపడుతున్నాం. యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని, అందుకు

బెలూన్లను ఎగురవేస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్‌పి

అవసరమైన నైపుణ్య అభివృద్ధి సాధించాలని కోరుచున్నాం. వచ్చే ఏడాది కాలంలో 6,680 మందికి నైపుణ్య శిక్షణ అందించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేస్తున్నాం. నీతి ఆయోగ్ మన జిల్లాను ఆశావాహజిల్లాగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు యువ శక్తిని సమర్థవంతంగా వినియోగించుకొనేందుకు, వారు ఉన్నత స్థాయికి చేరి సమాజానికి మంచి చేసేందుకు "గ్రామ, వార్డు విజ్ఞాన కేంద్రాలు" జిల్లాలో ఏర్పాటు చేస్తున్నాం. జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు హాజరు అవుతున్న యువతకు అవసరమైన మంచి పుస్తకాలు, రిఫరెన్సు పుస్తకాలు అందుబాటులోకి తీసుకొచ్చి వాటిలో వారు విజయం సాధించుటకు దోహదం చేయడం జరుగుతుంది.

ఉపాధిహామీ చట్టాన్ని గరిష్ట స్థాయిలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. తద్వారా ప్రతి ఒక్కరికి నిర్ధేశించిన పని దినాలు లభిస్తుంది. వేతనాలు అధికంగా రావడం వల్ల మెటీరియల్ కాంపోనెంట్ జనరేట్ కావడం తద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టవచ్చు. జిల్లాలో వచ్చే ఏడాది రూ.1200 కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ జనరేట్ చేయాలనే లక్ష్యంతో ఉన్నాం. ఈ నిధులతో బిటి, సిసి రహదారులు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. రహదారులు నిర్మాణంపై, ఇతర మౌళిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. మేజర్ రోడ్లను ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్ షిప్ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. జిల్లాలో సైతం మారుమూల గ్రామాలకు కూడా రహదారి సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపటాం. ఈ నెల 9న జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి లాబేసు-పూర్ణపాడు వంతెన నిర్మాణం పూర్తి చేసేందుకు, సీతంపేటలో రూ.7 కోట్లతో పసుపు ఉత్పాదన కేంద్రం ఏర్పాటుకు రూ. 2.50కోట్లుతో ఎన్.టి.ఆర్ అడ్వంచర్ పార్కును అభివృద్ధికి సహకరిస్తామని చెప్పినందుకు సిఎంకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

జిల్లాలో సంచరిస్తున్న ఏనుగుల గురించి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులతో చర్చించాం. ఇతర రాష్ట్రాల నుండి "కుంకి" ఏనుగులను రప్పించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. సహజ సిద్ధ ప్రకృతి రమణీయతలకు నిలయమైన మన జిల్లాలో పర్యాటకం వనరులు కోకొల్లలు. సీతంపేట మండలం అడలి వ్యూ పాయింట్, ఎన్.టి.ఆర్ అడ్వంచర్ పార్కు, గుమ్మలక్ష్మీపురం మండలం ఎస్.కె.పాడు పార్కు, తాడికొండ వాటర్ ఫాల్స్‌తో పాటు ప్రతి ప్రదేశం సుందరమైన ప్రదేశంగా ఉంది. వీటితో పాటు శంబర పోలమాంబ, పాలకొండ కోటదుర్గమ్మ, కోదులగుంప సోమేశ్వర ఆలయం వంటి ఆధ్యాత్మిక ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతాలను అభివృద్ధి చేసి గొప్ప పర్యాటక జిల్లాగా చేసేందుకు అవకాశాలు ఉన్నాయి. అందుకు అన్ని చర్యలు తీసుకుంటాం. ఇదే స్ఫూర్తి, అంకితభావంతో పని చేస్తూ జిల్లా సంపూర్ణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుచున్నాం. అనంతరం ఈ కార్యక్రమంలో వివిధ శాఖల శకటాలను, స్టాల్స్ ను రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్‌తో కలిసి తిలకించారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

క్లూస్ టీమ్, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు కార్యక్రమానికి హాజరైన ప్రజలలో ఉత్సాహాన్ని నిలిపింది. ట్రైనీ డాగ్ చేసిన విన్యాసాలు చూపర్లను ఆకట్టుకున్నాయి,

స్టాల్స్

జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ, జిల్లా విద్యాశాఖ, సమగ్ర గిరిజనాభివద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ, స్టేట్ బ్యాంక్ జిల్లా శాఖలు ఏర్పాట్లు చేసిన స్టాళ్లను రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ అధ్యంతం ఆసక్తిగా తిలకించారు.

శకటాలు

వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా విద్యా శాఖ, ఇంజనీరింగ్ శాఖ, గిరిజనాభివృద్ధి శాఖ, రాష్ట్ర విపత్తులు, అగ్ని ప్రమాద శాఖ ఏర్పాటు చేసిన అభివృద్ధి శకటాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి, జిల్లా కలెక్టర్‌తో కలిసి తిలకించారు. ఈ శకటాలలో మొదటి బహుమతి విద్యా శాఖ సొంతం చేసుకోగా, రెండో బహుమతి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మూడో బహుమతి గ్రామీణ నీటి పారుదల శాఖ సొంతం చేసుకున్నాయి.

గరుగుబిల్లి కెజిబివి పాఠశాల విద్యార్థులు ప్రదర్శిస్తున్న పిరిమిడ్ దిసే ఇండియా డాన్స్

భామిని కెజిబివి పాఠశాల విద్యార్థినులకు బహుమతి అందజేస్తున్న మంత్రి

మొదటి బహుమతి పొందిన విద్యాశాఖ శకటం

భూ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

గరుగుబిల్లి మండలం శివ్వాంలోని దళితులు సాగు చేస్తున్న భూ సమస్యలతో పాటు జిల్లాలోని భూ సమస్యల పరిష్కారం చూపడం పట్ల అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ఇందిర అన్నారు. స్థానిక కలెక్టరేట్ ఆవరణలో 31 రోజులుగా జరుగుతున్న భూబాధితుల రిలే నిరాహార దీక్షలకు గురువారం సిఐటియు నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ ఏళ్ల తరబడి సాగు చేస్తున్న శివ్వాం దళితుల భూమిని నేటికీ పరిష్కరించడంలో అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి సరైనది కాదని అన్నారు. దళితులపై దాడులు జరిగి రెండునెలలు కావస్తున్నా పెత్తందారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జిల్లావ్యాప్తంగా అన్‌సర్వేడ్ భూములు సర్వేలు చేసి సాగు హక్కులు ఇవ్వాలని, అలా చేయకపోవడం వల్ల పేదలు, గిరిజనులు సాగు చేస్తున్న భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని సక్రమంగా అమలు చేసి ప్రతి గిరిజన కుటుంబానికి 10 ఎకరాలు చొప్పున పట్టాలివ్వాలని చట్టంలో ఉన్నా ఇది అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లాలోని భూ సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ సమగ్ర సర్వేలు నిర్వహించి నిజమైన పేదలు, దళితులు, గిరిజనులు, పేదలు సాగు చేస్తున్న భూములకు హక్కులు కల్పించాలని, ఇనాం భూముల పేరుతో పద్మాపురం భూములకు హక్కుల్లేవని, అలాగే ముకాసాం పేర్లతో తుమరవల్లి, చిట్టిపురం ప్రాంతాల్లో భూములకు నేటికీ హక్కులు లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సుర్రు రామారావు, కుడుమూరు భూ పోరాట కమిటీ నాయకులు కొర్ర సుభాష్, చదల రామయ్య మాట్లాడుతూ 48 సర్వే నెంబరులో 782 ఎకరాలు కుడుమూరు భూములకు హక్కులు కల్పించాలని, లేకుంటే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నిరాహారా దీక్షలో పాచిపెంట మండల నాయకులు, పార్వతీపురం పట్టణం నాయకులు జి.వెంకటరమణ, బంకురు సూరిబాబు తదితరులు మద్దతుగా పాల్గొన్నారు.

19న ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టంపై వర్క్‌షాప్

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ఈనెల 19న పార్వతీపురంలో వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు సామాజిక చైతన్య వేదిక ఉత్తరాంధ్ర కన్వీనర్ పి.రంజిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు, న్యాయవాది డాక్టర్ రమేష్ రాజ్, పాల్గొంటారని, సోమవారం మధ్యాహ్నం 3గంటలకు పార్వతీపురం గిరిజన సామాజిక భవనంలో జరిగే ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ వర్గాల నేతలు హాజరుకావాలని ప్రకటనలో కోరారు.

గిరిజనాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే జయకృష్ణ

ప్రజాశక్తి - సీతంపేట

గిరిజన అభివృద్ధికి కృషి చేస్తానని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకష్ణ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక ఐటిడిఎలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే అనంతరం విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కత కార్యక్రమాలు తిలకించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఆటల పాటలతో పాటు విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ప్రభుత్వం గిరిజన విద్య కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని, దీన్ని గిరిజన విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. మారుమూల గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఖాళీగా ఉన్న ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎపిఒ చినబాబు, డిడి అన్నదొర, డిప్యూటీ ఇఒ పి.నారాయుడు, ఎంపిడిఒ గీతాంజలి, మండల టిడిపి అధ్యక్షులు సవర తోట మొఖలింగం, నాయకులు గండి రామినాయుడు, మాలయ్య, హెచ్.ప్రసాద్, తేజావతి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే

'వెలుగు'లో కానరాని స్వాతంత్ర్య వేడుకలు

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటే మండల మహిళా సమైక్య కార్యాలయ సిబ్బంది మాత్రం స్వాతంత్ర వేడుకలకు దూరంగా గడిపారు. దేశ ప్రధాని నుంచి కలెక్టర్ వరకూ వాడ వాడలా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరపాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ వీరు నిర్లక్ష్యం వల్ల స్వాతంత్ర్య వేడుకలు కదా కనీసం కార్యాలయ తలుపులు కూడా తెరవలేదని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు.



స్వాతంత్ర్య దినోత్సవేడుకలు కానరాని వెలుగు కార్యాలయం

బ్యాలెట్ పేపర్ విధానమే బెటర్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాజీ డిప్యూటీ సిఎం రాజన్నదొర

ప్రజాశక్తి - సాలూరు

దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఇవిఎంల వినియోగంపై సామాన్యుల నుంచి సాంకేతిక మేధావుల వరకు అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని మాజీ డిప్యూటీ సిఎం రాజన్నదొర అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో 78 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో ఇవిఎంలపై వచ్చినన్ని అనుమానాలు గతంలో ఎన్నడూ రాలేదని చెప్పారు. ఎన్నికల్లో ఇవిఎంల వినియోగాన్ని మెజారిటీ రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఇవిఎంలపై అనుమానాలు వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఈసారి ఎన్నికల ఫలితాలను బట్టి చూస్తే వాటిపై అనుమానాలు మరింత బలపడ్డాయని చెప్పారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్, కమ్యూనిస్టు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు కూడా వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. ఇన్ని అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఇవిఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్ విధానం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఇరుగుపొరుగు దేశాల్లో తలెత్తిన పరిణామాలను పరిశీలిస్తే దేశ విదేశాంగ విధానంలో లోపాలు ఉన్నాయని స్పష్టమయిందన్నారు. బంగ్లాదేశ్, నేపాల్ లాంటి దేశాల్లో కూడా భారత్‌పై వ్యతిరేకత పెరుగుతోందని చెప్పారు. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానం మార్చుకోవాలని సూచించారు.

హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి రాజన్నదొర అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల గురించి మాట్లాడకుండా ప్రజల్ని మభ్యపెట్టేలా సిఎం చంద్రబాబు నాయుడు పాలన సాగుతోందని చెప్పారు. వైసిపి ప్రభుత్వం హయాంలో అప్పులు తీర్చుకుంటూ పేదలకిచ్చిన హామీల అమలు పై దష్టి సారించినట్లు చెప్పారు.సంక్షేమ కేలండర్ కి అనుగుణంగానే మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఎల్లకాలం ఏ రాజకీయ పార్టీ కూడా ప్రజల్ని మోసం చేయలేదన్నారు. అంతకు ముందు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు వంగపండు అప్పలనాయుడు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ, జెసిఎస్ కన్వీనర్ గిరిరఘు, పట్టణ వైసిపి ఫ్లోర్ లీడర్ గొర్లి జగన్ మోహన్ రావు,మాజీ కౌన్సిలర్ తాడ్డి శంకరరావు,ఎం.అప్పారావు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులు రాష్ట్ర గిరిజనసంక్షేమ, స్త్రీ, శిశుసంక్షేమశాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశంసాలు అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ శ్యామ్‌కుమార్, ఎస్‌పి మాధవరెడ్డి ఉన్నారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో (కుడి నుంచి ఎడమ వరుసు) : ఎస్ఎస్ శోభిక (జాయింట్ కలెక్టర్), జి.కేశవనాయుడు (డిఆర్ఒ), కె.హేమలత (ఆర్‌డిఒ, పార్వతీపురం), వివి రమణ (ఆర్‌డిఒ పాలకొండ), దిలీప్‌కుమార్ (ఎఎస్‌పి), సునీల్ షరోన్ (ఎఎస్‌పి), ఎంవివిఎన్ కృష్ణాజీ (పంచాయతీరాజ్ ఎస్ఇ), డిడి నాయక్ (సివిల్ సప్లయ్ డిఎం), కె.రామచంద్రరావు (డ్వామా పీడీ), కింద వరుసులో (ఎడమ నుంచి కుడికి): ప్రభాకరరావు (ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ), కె.రాబర్ట్‌పాల్ (జిల్లా వ్యవసాయాధికారి), బి.వాగ్దేవి (జిల్లా ప్రభుత్వాసుపత్రుల సమన్వయాధికారి), జివి కృష్ణారావు (పాలకొండ డిఎస్‌పి), కె.శ్రీనివాస్ (పార్వతీపురం మున్సిపల్ కమిషనర్)తో పాటు పలువురు జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు

నిరసన తెలుపుతున్న మహిళలు

తాగునీటి సమస్యపై నిరసన

ప్రజాశక్తి - పాలకొండ

పట్టణంలో గారమ్మ కాలనీలో కొద్దిరోజులుగా తాగునీటి సమస్య వెంటాడుతుంది. గురువారం ఆ కాలనీ మహిళలు తాగునీటి కోసం ఖాళీ బిందెలతో కాలనీ ముందు నిరసన తెలియజేసారు. కొద్ది రోజులుగా తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని, అలాగే రహదారి సమస్య, వీధి దీపాలు కూడా వెలుగడం లేదన్నారు. దీనిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఎస్ఎంసి చైర్మన్‌కు అభినందన

ప్రజాశక్తి- సీతానగరం

మండలంలోని వెంకటాపురం పాఠశాల ఎస్ఎంసి చైర్మన్‌గా ఎన్నికైన బొప్పాదీ రాము, వైస్ చైర్మన్ పెంకి పెంటమ్మలను మాజీ ఎమ్మెల్యే జోగారావు గురువారం అభినందించారు. ఆయన్ను పార్వతీపురంలో మర్యాదపూర్వకంగా కలవగా వారిని అభినందించి పాఠశాల అభివృద్ధికి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుడితి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పోల సత్యన్నారాయణ, మాజీ సర్పంచ్ బి గౌరీ నాయుడు, బి ముకుంద, వై గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

28 మంది అధికారులకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా పార్వతీపురం, పాలకొండ డివిజన్‌కు సంబంధించిన 28 మంది జిల్లా అధికారులకు ఉత్తమ అధికారులుగా గుర్తించి ప్రశంసా పత్రాలు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు.

మండలంలో ఉత్తమ సేవకులకు ప్రశంస పత్రాలు

మండలంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన మండల స్థాయి సిబ్బందికి గురువారం ఎంపిడిఒ అకిబ్ జావేద్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను ఎంపిపి మజ్జి శోభారాణి చేతులు మీదుగా అందించారు.

పలువురు అధికారులకు ప్రశంసా పత్రాలు

సాలూరు: జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో పలువురు అధికారులు మంత్రి సంధ్యారాణి చేతులు మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. జిసిసి మేనేజర్ జె.రామా రావు ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం అందుకు న్నారు. రామారావు మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిసిసి బ్రాంచ్‌ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేశారు. టౌన్ సిఐ వాసునాయుడు ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం స్వీకరించారు. ఇంటిలిజెన్స్ హెచ్‌సి చిన్నారావు వరుసగా ఈ ఏడాది కూడా ప్రశంసా పత్రం అందుకున్నారు. టిడ్కో ఎఇ నాగరాజు కూడా ప్రశంసా పత్రం అందుకున్నారు.

పలువురు అధికారులకు ఉత్తమ అవార్డులు

కురుపాం : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలో రావాడ రామభద్రపురం పిహెచ్‌సి హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆకుల మురళీకృష్ణ, నియోజకవర్గంలో ఇంటిలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్, తహశీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐగా విధులు నిర్వహిస్తున్న కరుణాకర్‌కు ఉత్తమ అధికారులుగా గురువారం జిల్లా కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మండలంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు వీరికి అభినందనలు తెలిపారు.

పాలకొండ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారులుగా ఎంపికైన వారిలో పాలకొండ అధికారులు ఉన్నారు. ఆర్‌డిఒ వివి రమణ, డిఎస్‌పి జివి కృష్ణారావు, సిఐ చంద్రమౌళి, ఆర్డీవో సిసి రాంబాబు, అగ్నిమాపక శాఖ అధికారి సర్వేశ్వరరావు, శ్రీ విజయ హాస్పిటల్ ఎండీ దూబ పద్మావతికి అవార్డులు దక్కాయి.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి - జియ్యమ్మవలస

ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రీన్ అంబాసిడర్ల రుణం తీర్చలేనిదని పెద బుడ్డిడి సర్పంచ్ సీమల సుజాత అన్నారు. గురువారం సచివాలయం ఎదుట స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతిపిత మహాత్ముని స్మరించుకొని పతాకావిష్కరణ చేశారు. సకాలంలో జీతాలు చెల్లించకపోయినా నిరంతరం గ్రీన్ అంబాసిడర్లగా పనిచేస్తున్న తలసాని శ్రీనివాసరావు, గౌరు, పొగిరి శ్రీరామమూర్తిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రేవల్ల జ్యోతిశ్రీ, భువన మోహన్‌రావు, రేవల్ల నారాయణరావు పాల్గొన్నారు.

సీతానగరం: మండలంలోని అంటిపేట, పెదబోగిలి గ్రామ పారిశుధ్య కార్మికులను సర్పంచ్ తేరేజమ్మ, వైస్ సర్పంచ్ కె అరవింద్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సురగాల గౌరీ, కిరణం, బి కుసుమ, సూర్యనారాయణ, టిడిపి నాయకులు సాల హరి గోపాల్ రావు, దామనేని భాను ప్రసాద్, శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికురాలిని సత్కరిస్తున్న నాయకులు

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

సీతానగరం: మండలంలోని తామరకండి పంచాయతీ పరిధిలోని రేపటి వలస, గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు బేత అప్పలనాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జోగారావు గురువారం రేపటివలస వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైసిపి నాయకులున్నారు.

24న మండల సమావేశం

వీరఘట్టం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 24న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు తాత్కాలిక ఎంపిడిఒ డి.కల్యాణ దుర్గ గురువారం ప్రకటనలో తెలిపారు. ఎంపిపి డి.వెంకటరమ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపిటిసిలు, విధిగా హాజరు కావాలని ఆమె కోరారు. గతంలో జరిగిన సమావేశాలకు సంబంధించిన నివేదికలను తప్పని సరిగా తీసుకురావాలని చెప్పారు.

పార్వతీపురంలో కుండపోత

పార్వతీపురం: పార్వతీపురం పట్టణంలో గురువారం రాత్రి 8గంటలకు భారీ వర్షం కురిసింది. దీంతో పలు వీధుల్లోని రహదారులతో పాటు ప్రధాన రహదారి కూడా జలమయమయ్యాయి. ఫలితంగా వాహన దారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షం కురవడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పార్వతీపురం: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

పార్వతీపురం మన్యం జిల్లాలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంతో పాటు మండలాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఎక్కడ చూసినా త్రివర్ణపతాక రెపరెపలతో వీధులన్నీ ముస్తాబై ప్రజల్లో ఒక ఉద్విగ్న భరిత దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు అధికారి కార్యాలయంలో ఎస్‌పి మాధవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంఎంహెచ్ఒ విజయ పార్వతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర, ముందుగా ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మువ్వన్నెల జెండా ఆవిష్కరించి అనంతరం, పార్వతీపురం మున్సిపల్, తహశీల్దార్ ఎంపిడిఒ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆయన క్యాంపు కార్యాలయంతో పాటుగా బైపాస్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు.

సీతానగరం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పలగర శ్రీదేవి, సర్పంచ్ జొన్నాడ థెరీసమ్మ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రదానం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.రాములమ్మ, ఎంపిపి రమణమ్మ, వైద్యాధికారులు పావని, ఉష, సర్పంచ్ బలగ శ్రీనివాసరావు, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మరిపివలస ఉన్నత పాఠశాలలో కమిటీ చైర్‌పర్సన్ పెదిరెడ్ల ఈశ్వరమ్మ జెండా అవిస్కరణ చేశారు. వంద మంది విద్యార్థులకు వైట్ షూస్ ఇచ్చేందుకు దాత మర్రపు సత్యనారాయణ ముందుకు వచ్చారు.

కొమరాడ: స్థానిక ఎంపిడిఒ కార్యాంయలో ఎంపిడిఒ మల్లికార్జునరావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్ జెండా ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ పలు స్వచ్ఛంద సేవ సంస్థల ఆధ్వర్యంలో జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి శ్యామల, జెడ్‌పిటిసి డి.లక్ష్మి, విద్య శాఖ అధికారి జామి నారాయణస్వామి, కార్యాలయ ఎఒ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సాలూరు: 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నియోజకవర్గం లో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైర్ పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ జెండా ఎగురవేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిప్యూటీ డిఇఒ రాజ్ కుమార్ జెండా ఎగురవేశారు. పట్టణంలోని శ్రీ వెంకట విద్యాగిరి పాఠశాలలో ప్రాణదాత ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వి.గణేశ్వరరావు జెండా ఎగరువేశారు. పాఠశాల కరస్పాండెంట్ కోడూరు సాయి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కోటవీధి జంక్షన్‌లో వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో వికలాంగులకు నీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పి.వేణుగోపాలరావు గొడుగులు పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్త జిల్లెల్ల సీతారాం పాల్గొన్నారు. గుమడాం వైటిసిలో గర్భిణుల వసతి గృహంలో నీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పి.వేణుగోపాలరావు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. మేనేజర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

సీతంపేట: మండలంలో పులిపుట్టి సమీపంలో ఉన్న భారతి ఇంటర్నేషనల్ స్కూల్లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కరస్పాండట్ ఎస్‌పి పెంటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కలకత్తా ఇన్కమ్ టాక్స్ చీఫ్ కమిషనర్ జె సిరికుమార్, కమిషనర్ బిహెచ్ సత్యనారాయణ రాజు హాజరై జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు మురళీమోహన్, మురళి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

వీరఘట్టం: మండలంలోని నడుకూరు ఎంపియుపి పాఠశాలలో స్వాతంత్ర సమర యోధులు, దేశ నాయకులు చిత్రపటాలను ఆవిష్కరించారు. రేగులపాడు కెజిబివిలో టిడిపి పట్టణ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరహరి, ఎస్ఎంసి చైర్మన్ సాదు సురేష్ పాల్గొన్నారు.

పాచిపెంట: స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ డి.రవి ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి బి.ప్రమీల జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

సాలూరు రూరల్: మండలంలో మామిడిపల్లి సచివాలయం వద్ద సర్పంచ్ సువ్వాడ శశికళ, బురదలమ్మ ఎత్తిపోతల పథకం వద్ద చైర్మన్ బుస తవుడు, బాగువలస ఎస్‌సి కాలని వద్ద సర్పంచ్ రెడ్డి సుకన్య, శివారంపురంలో సర్పంచ్ జే మోహన్, కుర్మ రాజు పేట లో అముదల నళిని, పరామేశ్ జెండా వందనం చేశారు. కురుకుట్టి, మావుది, అన్నమరాజువలస, కొత్తవలస, పెద బొరబంద, జిగీరాం, గంజాయి భద్ర, సంపంగి పాడు, కొదమ గ్రామాలలో స్థానిక సర్పంచ్‌లు, విద్యా కమిటీ నాయకులు ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు.

గుమ్మలక్ష్మీపురం: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

గరుగుబిల్లి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఉరిటి రామారావు పతాకావిష్కరణ చేశారు. మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పైడితల్లి, ఎఒ నాలి అర్జునరావు, ఇఒపిఆర్‌డి ఎల్.గోపాలరావు, ఎంఇఒ నగిరెడ్డి నాగభూషణరావు, ఎపిఒ మండల గౌరీనాథ్, రౌతు రామినాయుడు, ఎన్ కులశేఖర్, గులిపల్లి ప్రవీణ్ కుమార్, తది తరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించుకోవాలి : ఎమ్మెల్యే

గుమ్మలక్ష్మీపురం: స్వాతంత్ర్య సమరయోధులను ఎప్పటికీ ప్రజలు గుర్తుంచుకోవాలని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం తన క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ఆమె స్థానిక వర్తక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో పాల్గొని మాట్లాడారు. ప్రజలంతా ఏకంగా ఉంటే ఏదైనా సాధించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే ఎల్విన్ పేట సర్కిల్ కార్యాలయంలో సిఐ సత్యనారాయణ, ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల మేనేజర్ బేతా కృష్ణమూర్తి నాయుడు, జడ్పీ హైస్కూల్‌లో ఎమ్మెల్యే జగదీశ్వరి, స్థానిక గ్రామ సచివాలయం, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ ప్రతాకాన్ని

కురుపాం: మాట్లాడుతున్న న్యాయమూర్తి సౌమ్యా జోస్పిన్

ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ సాల్మన్‌రాజు, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ అప్పారావు, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే మండలంలో పలు పంచాయతీ కార్యాలయాల్లో, సచివాలయాల్లోనూ, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

సాలూరు రూరల్ : మండలంలోని మామిడిపల్లిలోని శ్రీ ముంగారమ్మ తల్లి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు జరజాపు జ్యోతిష్ అధ్యక్షతన జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎన్‌వై నాయుడు, నాయకులు వై.అప్పలరాజు, బి.అప్పారావు, బి.కృష్ణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నారాయణమ్మ, కుమారి, జానకి, ఈశ్వరమ్మ, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తోణాం గిరిజన ఆశ్రమ పాఠశాలలో

మండలంలోని తోణాం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే ఆర్‌పి భంజ్‌దేవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైసిపి జిల్లా కార్యదర్శి దండి శ్రీను, సర్పంచ్ అదయ్య, రజనీ, వెంకటేష్, చైతన్య, సంతోష్, భాస్కర రావు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

పార్వతీపురంటౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కమిషనర్ కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ ఉద్యోగులకు, సిబ్బందికి ఎమ్మెల్యే, చైర్పర్సన్ ప్రశంసా పత్రాలను అందజేశారు.

వైసిపి కార్యాలయంలో...

స్థానిక వైసిపి కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, ఎంపిపి మజ్జి శోభారాణి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు మామిడి బాబ్జీ, బలగ నాగేశ్వరరావు, అలజంగి రవికుమార్, ఎంపీపీలు బలగ రమణమ్మ, గుడివాడ నాగమణి, మండల వైసిపి అధ్యక్షులు బొమ్మి రమేష్, పాలవలస మురళీకృష్ణ, బలగ శ్రీరాములు నాయుడు, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వైస్ ఎంపిపి సిద్ద జగన్నాధం, జెఎఎస్, సచివాలయం కన్వీనర్లు, సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాచిపెంట: జెండా వందనం చేస్తున్న తహశీల్దార్ రవి

జియ్యమ్మవలస : మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులు, సచివాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బొంగు సురేష్, ఎంపిడిఒ పి.శ్రీనివాసరావులు జెండాను ఎగరవేయగా, రెవెన్యూ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్, సీతారామయ్య, డిటి ఆర్.ఫకీరు, సిబ్బంది వీఆర్వోలు జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వీరఘట్టం : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి డి వెంకటరమణ నాయుడు జాతీయ జెండాన్ని ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయంలో వద్ద తహశీల్దార్ సిహెచ్ సత్యనారాయణ, పోలీస్ స్టేషనులో ఎస్ఎస్కే ఫక్రుద్దీన్, మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి పి.గౌరమ్మ, పట్టణ టిడిపి అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ జెండాను ఎగరవేశారు. వీరఘట్టం, బిటివాడ పిహెచ్‌సిల్లో వైద్యాధికారులు పి.ఉమామహేశ్వరి, మానస, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సిహెచ్ సుధాకర్‌రెడ్డి, జూనియర్ కాలేజీలో ప్రిన్సిపల్ డిఎస్వి రమణ, శ్రీ గాయత్రి పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపల్ ఎన్ సింహాచలం, కస్పాండెంట్ ఎస్ లోకేష్, సబ్ స్టేషన్‌లో ఎఇ డి.బాలాజీ దొర జాతీయ జెండాని ఎగరవేశారు. అలాగే మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఎస్ఎంసి చైర్మన్లు జెండాన్ని ఎగరవేశారు.

కురుపాం : స్థానిక కోర్టు ఆవరణలో న్యాయమూర్తి జె.సౌమ్యా జోస్పిన్ జాతీయ జండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి శెట్టి పద్మావతి, టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎం.రవణమ్మ జెండాను ఎగరవేశారు. పాఠశాలలో స్కూల్ కమిటీ చైర్మన్లు, పలు కార్యాలయాల్లో అధికారులు ప్రజా ప్రతినిధులు జెండాలు ఎగరవేసి జెండా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాలకొండ : స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్‌డిఒ, తహశీల్దారు కార్యాలయంలో వద్ద ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి జివి కృష్ణారావు, పోలీసు స్టేషన్‌లో సిఐ చంద్రమౌళి, మాజీ సైనిక ఉద్యోగుల కార్యాలయంలో ఎమ్మెల్సీ పాలవలన విక్రాంత్, బస్ స్టాండ్ దగ్గర సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణ రావు, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్‌పర్సన్ యందవ రాధా కుమారి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి బొమ్మాల భాను జెండా ఆవిష్కరించారు.

మక్కువ : స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో జడ్పిటిసి సభ్యులు మావుడి శ్రీనివాసరావు జండా వందన చేశారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండా వందనం చేపట్టి వివిధ పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు.

గరుగుబిల్లి: జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపిపి రామారావు

కొమరాడ: జెండా వందనం చేస్తున్న అధికారులు

సీతానగరం : నగదు పురస్కారం అందిస్తున్న నాయకులు

సీతంపేట : జెండా వందనం చేస్తున్న కరస్పాండెంట్ పెంటయ్య